
# జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహణ..






**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** జిల్లా లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6 వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధ వారము రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, జిల్లాఅదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 20 నుండి నిర్వహించబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ.... ఈనెల 20 నుండి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇంటింటా సర్వేతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని, ఒకే చిరునామాపై ఎక్కువ ఓట్లు వంటి అంశాలపై ప్రతేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబరు 29 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలకు నవంబరు 28 వరకు స్వీకరిస్తారని, డిసెంబరు 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఇ.ఆర్.ఓ., ఎఇఆర్, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపడతారని, ఇందుకోసం నియోజక వర్గ స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఎలక్టోరల్ జాబితా, పోలింగ్ స్టేషన్ మ్యాప్, విఐపి ఓటర్ల వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు తమ ఉన్న బి.ఎల్.ఓ. యాప్ లో ఓటర్ల వివరాలనుఫ నమోదు చేయడం జరుగుతుందని తెలియచేస్తూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సంవత్సరాలు నిండబోయే యువత వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించడం జరుగుతుందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా స్తా యి, అసెంబ్లీ స్తా యి, మాస్టర్ ట్రైనర్స్ , ఎనికల విభాగము సుపరింతెన్డేంట్ నేమత్ అలీ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి షరతులు లేకుండా రైతులకు ఒకేసారి రుణమాఫీ వర్తింప చేయాలి....

**బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**చేవెళ్ల , శుభ తెలంగాణ :** ఎటువంటి షరతులు లేకుండా రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తెలిపారు. ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ అమలు చేయాలని నేడు చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక నిర్వహించే నిరసన, ధర్నా స్థలాన్ని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుతో కలిసి కార్తీక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతులకు లేని కష్టాలు, ఇబ్బందులు నిర్లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనిమిది నెలల నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ చేస్తానని ప్రజలను మభ్యపెట్టి ఓట్లను వేయించుకున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఆగస్టు లోపు రైతులందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి ప్రస్తుతం మాట తప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. వెంటనే రైతులకు ఎటువంటి చర్చలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో 20% నుంచి 30% రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, దీన్ని ప్రభుత్వం గమనించాలని కోరారు. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలంటూ నేడు ఉదయం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నాకు మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్ర రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాలు కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, మాజీ ఎంపీపీ మంగల్ బాలరాజ్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, అనంతరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామ గౌడ్, మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి, నాయకులు నర్సింలు, వెంకటేష్, చందు, గూడుపల్లి శేఖర్ రెడ్డి, దండు సత్తి, మహేష్, జంగయ్య, రాంప్రసాద్ మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**ప్రభుత్వ హెూం శాఖ ప్రధాన కార్యదర్శిని కలిసిన లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ..**

**(శుభ తెలంగాణ/హైదరాబాద్)** రాష్ట్రవ్యాప్తంగా న్యాయవ్యవస్థలో న్యాయవాదులకు న్యాయం చేకూరేలా,న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే విధంగా,పిపీలు,ఏపీపీలు ట్రాన్స్ఫర్,ప్రమోషన్ విషయంలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వ హెూం శాఖ కార్యదర్శిని కలిసి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి,బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి,ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హెూం శాఖ ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ను కలిసి,రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిలువరించడానికి మరియు న్యాయవ్యవస్థలో జరుగుతున్న అవకతవకలను వివరించి,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరపున రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది.మా సూచనలకు సానుకూలంగా స్పందించి,ఈ విషయాలను హెూం మంత్రిగా ఉన్న సీఎం దృష్టికి తీసుకెళ్లి,వీలైనంత త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర నాయకులు నాగుల శ్రీనివాస్ యాదవ్,నరేందర్,కరిక మల్లేష్,హనుమంతు,మల్లేష్ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...

**చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేష్**



చేవెళ్ల , **శుభ తెలంగాణ:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం శంకర్పల్లి మండలంలోని దొంతన్ పల్లి లోని ఐబీఎస్ కళాశాల వద్ద తమ సిబ్బందితో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్లు ధరించాలని, లైసెన్సును తప్పనిసరి కలిగి ఉండాలని సూచించారు. రోడ్లపై వాహనాలను అతివేగం నడపకూడదని, నిర్దేశించిన వేగంలోని నడపాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కాగా త్రిబుల్ రైడింగ్ చేయడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## వెట్కద్యానికి వచ్చిన మహిళలు, చిన్నారుల నగ్న చిత్రాల చిత్రీకరణ

**అమెరికాలో భారత వైద్యుడి అరెస్టు**



తాను పనిచేసే ప్రదేశంలో రహస్య కెమెరాలతో మహిళలు, చిన్నారుల నగ్న చిత్రాలు రికార్డు చేసిన ఓ భారతీయ వైద్యుడిని అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి భార్య ఫిర్యాదు మేరకు అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడి ఇంటిలో వివిధ స్టోరేజ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వేలాదిగా వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పవిత్రమైన వృత్తిలో ఉన్న అతను నీచమైన పనికి పూనుకున్నాడు. తన దగ్గరకు వైద్యానికి వచ్చిన మహిళలు, చిన్నారులను స్పృహ లేని సమయం చూసి అభ్యంతరకర దృశ్యాలను రికార్డు చేసేవాడు.గత కొన్నేళ్లుగా తాను పనిచేస్తున్న ఆసుపత్రుల్లో రహస్య కెమెరాలతో వీడియోలను చిత్రీకరించాడు. ఎట్టకేలకు భార్య ఫిర్యాదుతో అతడి అరాచకాలు వెలుగులోకి రావడంతో ఇటీవల ఆక్లాండ్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు.వివరాల్లోకెల్తే.. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ 2011లో వర్క్ వీసాపై అమెరికాకు వెళ్లాడు. తొలుత కొన్నేళ్ల పాటు అలబామాలో నివాసమున్న అతడు 2018లో మిషిగాన్‌కు మకాం మార్చాడు. ఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని పలు ఆసుపత్రుల్లో ఫిజీషియన్‌గా పనిచేస్తున్నాడ

## రుణమాఫీ డబ్బులు మళ్లీ ప్రభుత్వానికే పంపించాం..

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** ప్రభుత్వం నుంచి తన అకౌంట్ లో జమా అయిన రుణ మాఫీ డబ్బులను ప్రభుత్వానికి తిరిగి చెల్లిస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం మీడియా తో తెలిపారు. తన అకౌంట్ లో జమ అయిన లక్షా యాభై వేల రూపాయలను వాపస్ తీసుకుని ప్రభుత్వానికి పంపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు తెలిపినట్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు.

## పొరపాటున స్పీకర్ అకౌంటు లో రైతు రుణమాఫీ డబ్బులు జమ..



**వికారాబాద్, శుభ తెలంగాణ:** వికారాబాద్ జిల్లాలో రాష్ట శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతా నెంబర్ కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జమ చేయబడినవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డి సి సి బి బ్యాంకు, తాండూర్, వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయినది. ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్ కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తునట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## యువత మానసిక బలహీనతల వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు..

**చేవెళ్ల సీఐ శ్రీధర్**



**చేవెళ్ల , శుభ తెలంగాణ:** యువత మానసిక బలహీనతల వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని చేవెళ్ల సిఐ శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని చైతన్య కళాశాలలో డ్రగ్స్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. మద్యపానం, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చెప్పారు. డ్రగ్స్ ను ఒకసారి అలవాటు చేసుకుంటే దానికి బానిసలు అవుతారని హెచ్చరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా వారి నడవడికను ఇప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలకు శంకుస్థాపన..

**– పూజలు నిర్వహించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** వికారాబాద్ జిల్లాలో నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల పనులకు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వేదమంత్రోచన మధ్య శంఖుస్థాపన గావించి, భూమి పూజలో పాల్గొన్నారు. వైద్య కళాశాల నిర్మాణ నిమిత్తం 30 ఎకరాలలో నిర్మాణాలు చేపట్టేందుకు 235 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టడం జరుగుతుంది. మంజూరు అయిన నిధులతో ప్రిన్సిపల్, ఆర్ఎంఓ, సూపరిండెంట్ క్వార్టర్లతో పాటు వసతి గృహాలను నిర్మించనున్నారు. ముందుగా కార్యక్రమ ప్రాంగణంలో శాసన సభాపతికి జిల్లా కలెక్టర్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాత్ బేగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, ఆర్డిఓ వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వెండి కంచంలో తింటే ఎన్ని లాభాలో?




వెండిపాత్రల్లో భోజనం చేస్తే ఆరోగ్యానికి పుష్కలమైన ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. వెండి పాత్ర లేదంటే.. వెండి స్పూన్ తో తిన్నా కూడా.. మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇమ్యూనిటీ పవర్ పెరగడం వల్ల ఇన్ఫెక్షన్లు, ఏవైనా వ్యాధులు ఉన్నా వాటిని తగ్గించడంలో బాగా సహాయపడతాయి. వెండి పాత్రల్లో భోజనం చేయడం వల్ల మనకు జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. తిన్నది ఈజీగా జీర్ణం అవుతుంది. వెండి పాత్రల్లో భోజనంతో మన బాడీని చాలా కూల్ గా ఉంచుతుంది. మెంటల్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. వెండి సహజసిద్ధమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.. మనకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. వెండిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ మైక్రోబయల్ ఉంటాయి. ఇవి.. మన శరీరంలో హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడానికి సహాయపడుతుంది. చాలా రకాల ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. కంటి వ్యాధులు, ఎసిడిటీ, శరీర చికాకులను తొలగించడంలో కూడా ఇది బాగా సహాయపడుతుంది. శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి కూడా ఇది సహాయపడుతుంది. వెండిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీలు ఉంటాయి. ఇవి.. మన బాడీలో ఇన్ ఫ్లమేషన్ తగ్గడానికి సహాయపడుతుంది. ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. సిల్వర్ అయాన్లు శరీరంలోని బ్యాక్టీరియా పై దాడి చేస్తాయి. ఇక వెండి పాత్రలో ఆహారం తీసుకుంటే జలుబు, ఫ్లూ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. ఇది వ్యాధికారక వైరస్ లపై పోరాడేందుకు సహాయపడుతుంది. సిల్వర్ వస్తువులలో భోజనం చేయడం వల్ల ఆహారం రుచిని కూడా పెంచుతుంది. అంతేకాదు.. భోజనానికి మంచి సహజమైన ఫ్లేవర్, అరోమా తీసుకువచ్చి మనం ఫుడ్ ని ఎంజాయ్ చేయడానికి సహాయపడుతుంది.

## నల్లేరుతో నమ్మలేని లాభాలు..
## ఔషధ గుణాలు తెలిస్తే అసలు వదిలిపెట్టరు..



తీగ జాతికి చెందిన నల్లేరు మొక్కను వజ్రవల్లి, అస్థి సంహారక అని పలు రకాల పేర్లతో పిలుస్తుంటారు. నల్లేరు తీగ వల్లన కలిగే లాభాలు గ్రామాల్లో ఉండే వారికి ఈ మొక్కపై అవగాహన ఎక్కువ. నల్లేరులో కాల్షియం, విటమిన్ సీ, సెలీనియం, క్రోమియం, విటమిన్ బీ, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా అంటాయి. అలాగే దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. నల్లేరులో కెరోటినాయిడ్స్, కాల్షియం, విటమిన్ సీ, కాల్షియమ్, సెలీనియమ్, క్రోమియం, విటమిన్ బి, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. నల్లేరు ఎముకల దృఢత్వాన్ని పెంచటమే కాకుండా ప్రక్కన వుండే కండరాల కూడా శక్తినిస్తుంది. విరిగిన ఎముకలు సులభంగా అతుక్కుంటాయి. మహిళల్లో మెనోపాజ్ లక్షణాల్లోముఖ్యమైన ఎముకల బలహీనత చాలా ముఖ్యంది చెబుతారు. నల్లేరులో పీచు అధికంగా ఉండటం వలన పైల్స్ సమస్యను తగ్గిస్తుంది. నల్లేరు రసంలో నెయ్యి, పంచదార కలిపి తాగితే పీరియడ్స్‌కు సంబంధించిన దోషాలు తొలగిపోతాయట. అంతేకాదు ప్లాస్టిక్ నిరోధించే గుణాలు పుష్కలంగా ఉన్నాయంటున్నారు నిపుణులు. నల్లేరులో నొప్పి నివారణ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఆస్ప్రిన్ మాత్రకి సమానంగా ఉండే ఇందులోని ఔషధగుణం నొప్పి నివారణకు బాగా ఉపయోగ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. నల్లేరులో యాంటిబాక్టీరియల్, యాంటిఫంగల్, యాంటిఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. నల్లేరు రసంతో రక్తహీనత నుంచి కాపాడుకోవచ్చు. ఎముకల దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, వాటికి శక్తి నిస్తుంది. నల్లేరు తీగ రసంతో రక్తహీనత సమస్యను పరిష్కరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నల్లేరులోని పీచు ఫైల్స్ సమస్యను తగ్గిస్తుంది. నల్లేరు రసంలో నెయ్యి, పంచదార కలిపి తాగితే పీరియడ్స్ సంబంధించిన సమస్యలు తొలిగిపోతాయట. చివరగా ఒక్క విషయం దీన్ని కోసినా, కొరికినా దురద వస్తుంది. అందుకోసం కోసేటప్పుడు చేతులకు నూనె రాసుకుంటే దురద రాదు.

## టాన్సిల్స్‌తో ఇబ్బందులా..
## ఇలా చేసి ఉపశమనం పొందండి



గవదలు లేక టాన్సిల్స్ నొప్పి చాలా విసుగుగా ఉంటుంది. ఇది అసౌకర్యాన్ని, మింగడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది వైరల్ లేదా బ్యాక్టీరియా సంక్రమణ వల్ల అయినా, ఎర్రబడిన టాన్సిల్స్ రోజువారీ కార్యకలాపాలను సవాలుగా మార్చగలవు. అయితే, ఉపశమనం కలిగించే వాటిలో వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడే అనేక నివారణలు ఉన్నాయి. వెచ్చని ఉప్పు నీటితో పుక్కిలించండి: టాన్సిల్ నొప్పికి అత్యంత పురాతనమైన, అత్యంత ప్రభావవంతమైన నివారణలలో ఒకటి వెచ్చని ఉప్పు నీటితో పుక్కిలించడం. ఈ సరళమైన పరిష్కారం వాపును తగ్గించడానికి, గొంతులోని బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. ఒక గ్లాసు వెచ్చని నీటిలో అర టీస్పూన్ ఉప్పును కలపండి. ఇలా ఉత్తమ ఫలితాల కోసం రోజుకు చాలాసార్లు పుక్కిలించండి. హైడ్రేటెడ్ గా ఉండండి: టాన్సిల్ నొప్పితో వ్యవహరించేటప్పుడు పుష్కలంగా ద్రవాలు తాగడం చాలా ముఖ్యం. నీరు గొంతును తేమగా ఉంచడానికి, ఏదైనా చెడు బయటకు తీయడానికి సహాయపడుతుంది. గొంతును మరింత ఉపశమనం చేయడానికి మూలికా టీలు లేదా సూప్ల వంటి వెచ్చని పానీయాలను ఎంచుకోండి. నొప్పి నివారణలు: ఎసిటమైనోఫెన్ లేదా ఇబుప్రోఫెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణలు టాన్సిల్ నొప్పికి సంబంధించిన అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. సిఫార్సు చేసిన మోతాదు మార్గదర్శకాలను అనుసరించాలని గురః పెట్టుకండి. అవసరమైతే డాక్టర్ ను సంప్రదించండి. గొంతు స్ప్రేస్: గొంతు లోజెంజెస్ను పీల్చడం లేదా గొంతు స్ప్రేలను ఉపయోగించడం వల్ల టాన్సిల్ నొప్పి నుండి తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది. గొంతును ఉపశమనం చేయడానికి, వాపును తగ్గించడానికి మెంథాల్ లేదా తేనె వంటి పదార్థాలను కలిగి ఉన్న ఉత్పత్తుల కోసం చూడండి. చికాకు కలిగించే పదార్థాలకు దూరంగా ఉండండి: పొగ, కాలుష్యం, బలమైన వాసనలు వంటి చికాకులను నివారించడం వల్ల గొంతుకు మరింత చికాకును నివారించవచ్చు. ధూమపానం ముఖ్యంగా నివారించాలి. ఎందుకంటే., ఇది టాన్సిల్ నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. ఇంకా నయం చేయడంలో ఆలస్యం చేస్తుంది.

## 21 రోజుల పాటు కాఫీ తాగకపోతే..
## మీ శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా?



కాఫీని మానేయడం వల్ల మీ ఆరోగ్యానికి అనేక సానుకూల మార్పులు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాఫీలో ఉండే కెఫిన్ ఒత్తిడి, ఆందోళనను పెంచుతుంది. 21 రోజుల పాటు కాఫీని మానేయడం ద్వారా, మీరు ఒత్తిడి నుండి విముక్తి పొందుతారు. కాఫీలోని కెఫిన్ రక్తపోటును పెంచుతుంది. 21 రోజుల పాటు కాఫీ తాగకపోవడం వల్ల మీ రక్తపోటు అదుపులో ఉంటుంది. కాఫీలో ఉండే కెఫిన్ నిద్రను ప్రభావితం చేస్తుంది. 21 రోజుల పాటు కాఫీ తాగకపోవడం వల్ల మీ నిద్రనాణ్యత మెరుగవుతుంది. అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులంటున్నారు. దీంతో మీరు రిఫ్రెష్ గా ఉంటారు. కెఫిన్ శరీరం నుండి నీటిని తొలగిస్తుంది. ఇది డీ హైడ్రేషన్‌కు కారణమవుతుంది. 21 రోజుల పాటు కాఫీ మానేయడం వల్ల మీ శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. కాఫీలో ఉండే టానిన్లు దంతాలను పసుపు రంగులోకి మార్చగలవు. కాఫీ, టీలలో ఉండే కొద్ది ఆమ్ల స్వభావం వల్ల దంతాలు రంగు మారుతాయట. అలాగే కొన్ని దంత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉందని ఆరోగ్య నిపుణులంటున్నారు. 21 రోజుల పాటు కాఫీ తాగకపోతే దంతాల రంగు మెరుగుపడుతుంది. మూడు వారాల పాటు కాఫీ, టీ తాగని వారి బరువులో కూడా మార్పును గమనిస్తారని, వెయిట్ లాస్ అవుతారని ఆరోగ్య నిపుణులంటున్నారు. వీటిలో ఉండే చక్కెర బరువు పెరిగేలా చేస్తుందని చెబుతున్నారు. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు కాఫీ, టీలను తక్కువగా తీసుకోవటం మంచిదని సూచిస్తున్నారు. ఎక్కువ కాఫీ తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. ఇది ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. 21 రోజుల పాటు కాఫీని మానేయడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ప్రారంభంలో, కాఫీ మానేయడం వల్ల కొంత అసౌకర్యం కలుగవచ్చు. మీరు దృష్టి పెట్టడం కష్టంగా అనిపించవచ్చు. కానీ 21 రోజులు కాఫీ మానేసిన తర్వాత మీ దృష్టి మెరుగుపడుతుంది.

## పరగడుపున నానబెట్టిన కొత్తిమీర నీరు తాగితే ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా?

చాలా మంది ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి సహజ మార్గాల కోసం చూస్తున్నారు. ప్రజాదరణ పొందిన అటువంటి నివారణలలో ఒకటి నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీటిని తాగడం ఒకటి. హిందీలో ధనియా అని కూడా పిలువబడే కొత్తిమీర విత్తనాలను సాధారణంగా వంటలో వాటిని ప్రత్యేకమైన రుచి కోసం ఉపయోగిస్తారు. అయితే, రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయం తినడంవల్ల ఈ చిన్న విత్తనాలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొన్ని కొత్తిమీర విత్తనాలను (ధనియాలు) రాత్రిపూట నీటిలో నానబెట్టడం ద్వారా నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీటిని తయారు చేస్తారు. విత్తనాలు నీటిని గ్రహించి వాటి పోషకాలను విడుదల చేస్తాయి. ఇది ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన శక్తివంతమైన మిశ్రమాన్ని సృష్టిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:కొత్తిమీర విత్తనాలు వాటి జీర్ణ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఉదయాన్నే నానబెట్టిన కొత్తిమీర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వీటి వల్ల గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది: కొత్తిమీర విత్తనాల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కొత్తిమీర విత్తనాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు చూపించాయి. పొద్దుతిరుగుడు కొత్తిమీర విత్తనాల నీటిని ఉదయం త్రాగడం డయాబెటిస్ ఉన్నవారికి లేదా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించాలని కోరుకునే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కొత్తిమీర విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడే విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుండి శరీర రక్షణను బలోపేతం చేస్తుంది. బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది:కొత్తిమీర గింజలలో కేలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గించే ఆహారానికి గొప్ప అదనంగా ఉంటాయి. నానబెట్టిన కొత్తిమీర విత్తనాల నీరు తాగడం వలన ఎక్కువగా తినాలనే కోరికలను అరికట్టడానికి, కడుపు నిండుగా ఉండేలా సంపూర్ణమైన అనుభూతిని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గించే ప్రయత్నాలకు సహాయపడుతుంది.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110